నల్లగొండలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో జెండావిష్కరణ చేసి వందనం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు తదితరులు

మిర్యాలగూడ : జెండా ఎగురవేసి నినదిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు తదితరులు

నకిరేకల్ : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

మిర్యాలగూడ : సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

నల్లగొండ : జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న సిబ్బంది

హాలియాలో తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేములపల్లిలో జాతీయ, బీఆర్ఎస్ జెండాలను ఎగురవేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, నాయకులు

అంబరాన్నంటిన ఆవిర్భావ సంబురాలు

జిల్లా వ్యాప్తంగా సోమవారం రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా కోర్టులో ప్రధాన న్యాయమూర్తి నాగరాజు, ఎస్పీ కార్యాలయంలో ఎస్‌పీ శరత్‌చంద్రపవార్, 12వ బెటాలియన్‌లో కమాండెంట్ వీరయ్య, ఎంజీయూలో వీసీ ఖాజా అల్తాఫ్‌హుస్సేన్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ కార్యాలయంలో సీఐలు ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, రాఘవరావు, మహాలక్ష్మయ్య, డీఈవో కార్యాలయంలో డీఈవో భిక్షపతి, ఆర్టీసీ ఆర్‌ఎం కార్యాలయంలో ఆర్‌ఎం జాన్‌రెడ్డి, డీఎంహెచ్‌వో కార్యాలయంలో డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, మండల కేంద్రాల్లో ఎంపీడీవోలు, తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్లు, పోలీస్‌స్టేషన్లలో ఎస్ఐలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కార్యాలయాల్లో ఆయా పార్టీల ప్రతినిధులు జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధించుకున్న తీరును గుర్తుచేసుకున్నారు.

– నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, జూన్ 2

పెద్దవూర తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, మాజీ జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి తదితరులు

చందంపేటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామన్నపేటలో వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

మునుగోడులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండలోని ఎంజీ యూనివర్సిటీలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ అల్తాఫ్ హుస్సేన్, అధ్యాపకులు

చౌటుప్పల్‌లో జెండాకు వందనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సర్టిఫికెట్లు చూపుతున్న క్రీడాకారులు

బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు క్రీడాకారుల ఎంపిక

మిర్యాలగూడ, జూన్ 2: రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక పూర్తయిందని బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ జి.అంజయ్య, అధ్యక్షుడు డాక్టర్ టి.ప్రశాంత్‌లు తెలిపారు. సోమవారం పట్టణంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల నుంచి నిర్వహించిన అండర్ 11, 13, 15, 17, 19 ఓపెన్ కేటగిరీల బాలబాలికల సెలక్షన్స్ విజయవంతంగా పూర్తయినట్లు వారు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. అనంతరం క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుబాబు, కార్యదర్శి పి.నవీన్‌కుమార్, సెలక్షన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.శ్రీనివాస్, జిల్లా కోచ్ ఎం.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నార్కట్‌పల్లి జూన్ 2 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో సోమవారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కట్టంగూరు మండలం పామనగుండ్లకు చెందిన చెరుకు మహేశ్(24) బైక్‌పై నార్కట్‌పల్లికి కూరగాయల కోసం వచ్చాడు. తిరిగి గ్రామానికి వెళ్తుండగా ఎదురుగా మరో బైక్ ఢీకొట్టడంతో మహేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు వచ్చి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా సాయిమణికంఠ ఆలయ వార్షికోత్సవం

కట్టంగూర్, జూన్ 2 : మండల కేంద్రంలోని సాయి మణికంఠ ఆలయ 15వ వార్షికోతవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, దైద రవీందర్ వేర్వేరుగా పూజలు చేశారు. అనంతరం మహాగణపతి హోమం, మహాపడిపూజ, అభిషేకాలు, నివేదన హారతి నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.

కాంగ్రెస్ మోసాన్ని గ్రహించి బీఆర్ఎస్‌లో చేరికలు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్

గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రవీంద్రకుమార్, చిత్రంలో కంచర్ల

నీలగిరి, జూన్ 2 : కాంగ్రెస్ మోసాన్ని గ్రహించి ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం తిప్పర్తి మండలం పజ్జూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాతంగి జానయ్య ఆ పార్టీకి రాజీనామా చేసి పలువురు మాజీ వార్డు సభ్యులు, కుటుంబాలతో కలిసి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు రాగి దుర్గమ్మ, వెంకటయ్య, బొంగరాల చిన్న సైదులు, పల్లె సుధాకర్‌తో పాటు పలు కుటుంబాలు ఉన్నాయి. అలాగే నల్లగొండ పట్టణంలోని 26వ వార్డుకు చెందిన మహ్మద్ అబ్బాస్ గత సంవత్సరం ఫిబ్రవరిలో రోడ్డు ప్రమాదంలో మరణించగా ప్రమాద బీమా కింద ఆయన కుటుంబానికి రూ.రెండు లక్షల చెక్ అందజేశారు.

తెలంగాణ సాధించిన ఘనత కేసీఆర్‌దే : చిరుమర్తి

నకిరేకల్ జూన్ 2 : చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కొనియాడారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నకిరేకల్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో తెలంగాణను సుసంపన్న రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అన్నివర్గాల ప్రజలు ముందుకు సాగి కేంద్రం మెడలు వంచి తెలంగాణ సాధించారని గుర్తుచేశారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానని, కేసీఆర్ సీఎంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే కేసీఆర్‌కు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

జిల్లా అభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేద్దాం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నీలగిరి, జూన్ 2 : జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి పనిచేద్దామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పోరాటాల వల్ల రాష్ట్రాన్ని సాధించుకున్నామని అందులో భాగంగా తానుసైతం మంత్రిపదవికి రాజీనామా చేశానని చెప్పారు. నల్లగొండ జిల్లా నమ్మకానికి ప్రతిరూపమని, పోరాటాల పొద్దుపొడుపు అని అలాంటి జిల్లాలో పుట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజల భవిష్యత్ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్-2047 పేరుతో పేదల సంక్షేమం కోసం సమగ్ర పాలసీలు రూపొందించిందని ఇవి ప్రపంచ స్థాయిలో తెలంగాణను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాయని అన్నారు. ఆర్టీసీలో ఉచితంగా నాలుగుకోట్ల అరవై లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేయగా వారికోసం 203 కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. అంతకు ముందు క్లాక్‌టవర్ సెంటర్‌లోని అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి అమరవీరులకు నివాళులు అర్పించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంసపత్రాలు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన వెంట శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. స్టాల్స్ సందర్శించకుండానే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెనుదిరిగారు. ఆయా శాఖల అధికారులు నిరుత్సాహానికి గురయ్యారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం స్థల పరిశీలన

స్థల పరిశీలన చేస్తున్న కలెక్టర్ త్రిపాఠి

కొండమల్లేపల్లి, జూన్ 2 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ దేవరకొండ నియోజకవర్గానికి రూ.200 కోట్లతో మంజూరైంది. ఈ స్కూల్ నిర్మాణం కోసం మండలంలోని కోల్ ముంతల్ పహాడ్ పరిధిలో ఉన్న 202 సర్వే నంబర్‌లోని స్థలాన్ని సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ 202 సర్వే నంబర్ స్థలం కోదాడ, జడ్చర్ల జాతీయ రహదారిపై ఉండటంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని అన్నారు. స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆమె వెంట దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ నరేందర్, ఆర్ఐ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

లక్ష్మణ్ బాపూజీని జాతిపితగా ప్రకటించాలి

లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్

నల్లగొండ రూరల్ జూన్ 2: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని జూన్ 2న రాష్ట్రం వ్యాప్తంగా కొండా విగ్రహాలు లేని చోట చిత్రపటాలు పెట్టి వేడుకలు చేయాలని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పాల కేంద్రం వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ విగ్రహానికి జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షులు పొట్టబత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం, పద్మశాలీ సంఘం, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు యువజన విద్యార్థి సంఘాలు వేడుకలు ఘనంగా నిర్వహించాయి. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు యాదగిరి, జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ బాపూజీకి భారతరత్నతోపాటు తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని కోరారు.

దిలావర్‌పూర్‌లో బొడ్రాయి ప్రతిష్ఠ

దామరచర్ల, జూన్ 2 : మండలంలోని దిలావర్‌పూర్‌లో సోమవారం బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. పల్లెలు పాడిపంటలు, శాంతిసామరస్యాలతో విలసిల్లాలని వేడుకున్నారు. బొడ్రాయి ప్రతిష్ఠ సందర్భంగా గ్రామంలో సందడి నెలకొన్నది.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు సజీవ దహనం

నీలగిరి, జూన్ 2 : షిర్డీ వెళ్లి వస్తూ కారులో అకస్మాత్తుగా మంటలు రావడంతో ఉపాధ్యాయుడు సజీవ దహనం అయిన ఘటన మహారాష్ట్రలోని హుస్నాబాద్ జిల్లాలో జరిగింది. కుటుంబ సభ్యులు, స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ పట్టణంలోని ఏచూరి గార్డెన్ సమీపంలో నివాసం ఉంటున్న సురేశ్(48) నాలుగు రోజుల కితం స్నేహితులతో కలిసి షిర్డీ సాయిబాబా దర్శనం కోసం బయలుదేరారు. దర్శనం పూర్తిచేసుకుని తిరిగి వస్తుండగా అదివారం ఉదయం హుస్నాబాద్ సమీపం లోకి రాగానే కారులో అకస్మాత్తుగా మంటలు రావడంతో డ్రైవర్‌తో పాటు స్నేహితులు కారు నుండి బయటకు వచ్చారు. కానీ, సురేశ్ మంటల్లోనే చిక్కుకుని దహనం అయ్యాడు. కాగా సురేష్ మాడ్గుల పల్లి మండలంలోని చెర్వుపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

కొండమల్లేపల్లి, జూన్ 2 : స్థానిక పశువుల సంత నుంచి సోమవారం తెల్లవారుజామున అక్రమంగా రెండు బొలేరో వాహనాల్లో హైదరబాద్ తుక్కుగూడకు తరలిస్తున్న ఎనిమిది పశువులను పట్టుకుని ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అజ్మీర రమేశ్ తెలిపారు.

తిరుమలగిరి(సాగర్) : మండలంలోని గర్కెనట్‌తండాకు చెందిన సపావత్ బూరా నుంచి నల్లగొండ పట్టణానికి చెందిన సల్మాన్ అనే వ్యక్తి ఐదు ఆవుపెయ్యలు, రెండు కోడె దూడలను కొనుగోలు చేసి నాయుడుపాలేనికి చెందిన డ్రైవర్ మెగావత్ నరసింహ సహాయంతో వాహనంలో మూగజీవాలను తరలిస్తుండగా తునికినూతల క్రాస్ రోడ్డు వద్ద పట్టుకున్నట్లు ఎస్ఐ వీరశేఖర్ తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేసి మూగజీవాలను నల్లగొండలోని గోశాలకు తరలించినట్లు చెప్పారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కేసులు : ఎమ్మెల్యే కోమటిరెడ్డి

మునుగోడు, జూన్ 2: మునుగోడులోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతులకు నాణ్యమైన విత్తనాల చిరు సంచుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి రైతులకు నాణ్యమైన విత్తన చిరుసంచులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నకిలీ విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నకిలీ విత్తనాలు పంపిణీ చేసే వారిని ఉపేక్షించేదిలేదన్నారు. అంతకు ముందు రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునుగోడు క్యాంప్ కార్యాలయంలో జెండా ఎగురవేశారు. డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, డైరెక్టర్ చెన్నారెడ్డి, ఏడీఏ వేణుగోపాల్ తదితరులుపాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

1 రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) పేరు మరియు చిరునామా: మెసర్స్ మయూరి హాస్పిటాలిటీస్, యజమాని: వేలాది మంజూల, ఇం.నెం.4-244, హాల్ నెం.205, బ్లాక్ నెం.4, రెండవ అంతస్తు, శ్రీ తారకరామ కాంప్లెక్స్, సర్వే నెం.44/1 మరియు 44/2, నాగార్జున సాగర్ రోడ్, హాలీయ (గ్రా), అనుముల (మం), నల్లగొండ జిల్లా, తెలంగాణ-508377. శ్రీమతి వేలాది మంజూల భర్త వేలాది మోహన్, ఇం.నెం.18-104/2, వాసవి నగర్ మెయిన్‌రోడ్, నకిరేకల్, నల్లగొండ జిల్లా-508211.
స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: 31-03-2025 నాటికి రూ. 2,05,35,105/- మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.
విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
నాగార్జున సాగర్ రోడ్, హాలియా గ్రామం, అనుముల మండలం, నల్లగొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద గల, సర్వే నెం.44/1 మరియు 44/2లో ఇం.నెం.4-244, బ్లాక్ నెం.4లో 4441.75 చ.మీటర్లు విస్తీర్ణం సర్వే నెం.44/1 మరియు 44/2పై 5312.48 చ.గజాలలో 481.6 చ.గజాలు భూమి అవిభాజ్యతో వాటాతో సహా 10357 చ.అ ప్లింత్ ఏరియా గల ''శ్రీ తారక రామ కాంప్లెక్స్''లో రెండవ అంతస్తులో కమర్షియల్ స్పేస్-ఫంక్షన్ హాల్ నెం.205 యావత్తు, సరిహద్దులు: హాల్ సరిహద్దులు: ఉత్తరం: 6'-6'' కారిడార్, దక్షిణం: 6'-6'' కారిడార్, తూర్పు: కొనుగోలుదారు స్వంత షాప, పడమర: ఖాళీ, భూమి సరిహద్దులు: ఉత్తరం: గోడుమల్కా బజార్ ఇల్లు, దక్షిణం: 20'-00'' వెడల్పు రోడ్, తూర్పు: హాలియా నుండి నాగార్జున సాగర్ రోడ్, పడమర: 20'-00'' రోడ్.
సేల్ డీడ్ నెం.5278/2017, తేది: 29-12-2017, ఎస్ఆర్ఒ నిడమనూర్ వద్ద రిజిస్టర్ అయింది,
గూగుల్ కోఆర్డినేటర్: 16.7792424, 79.3184774
రిజర్వు ధర: రూ. 1,75,77,000/- బయానా: రూ.17,57,700/- బిడ్ పెంపుదల: రూ.1,75,770/-
గమనిక: సదరు అమ్మకం డిఆర్‌టి-1, హైదరాబాద్‌లో సెక్యూరిటైజేషన్ అప్లికేషన్ ఎస్ఎ 86/2020 ఫలితానికి లోబడి ఉంటుంది.

2 రుణగ్రహీత మరియు తనఖాదారు పేరు మరియు చిరునామా: శ్రీమతి నర్సింగోజు వీనజ భర్త అబ్బనపూరి నాగేంద్ర చారి, చిరునామా-1: ఇం.నెం.278/3, సర్వే నెం.75, వార్డ్ నెం.7, బ్లాక్ నెం.7, రోడ్ నెం.1, చైతన్య నగర్, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, చిరునామా-2: ఇం.నెం.1-55, చింతపల్లి, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, సహ-దరఖాస్తుదారు మరియు తనఖాదారు: శ్రీ అబ్బనపూరి నాగేంద్ర చారి తండ్రి బిక్షయ్య అబ్బనపూరి, చిరునామా-1: ఇం.నెం.278/3, సర్వే నెం.75, వార్డ్ నెం.7, బ్లాక్ నెం.7, రోడ్ నెం.1, చైతన్య నగర్, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, చిరునామా-2: ఇం.నెం.1-55, చింతపల్లి, మిర్యాలగూడ పోస్ట్ మరియు మండలం, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207.
బకాయి మొత్తం: 31-03-2025 నాటికి రూ. 38,43,539.00/- మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.
విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
శ్రీమతి నర్సింగోజు వీనజ భర్త అబ్బనపూరి నాగేంద్ర చారి మరియు శ్రీ అబ్బనపూరి నాగేంద్ర చారి తండ్రి బిక్షయ్య అబ్బనపూరికి చెందిన, చైతన్య నగర్, మిర్యాలగూడ టౌన్, మిర్యాలగూడ మండలం మరియు మున్సిపాలిటీ, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207 వద్ద గల సర్వే నెం.75, వార్డ్ నెం.1, బ్లాక్ నెం.7లో, 111 చ.గజాలు విస్తీర్ణం, ఇం.నెం.7-278/3తో కొత్తగా నిర్మించబడిన నివాస ఇలు యావత్తు, సరిహద్దులు: తూర్పు: మంగ నర్సింహ ఇల్లు, పడమర: 24' అ.వెడల్పు రోడ్, ఉత్తరం: ఏకుల రామలక్ష్మి ఇల్లు, దక్షిణం: మరిగంటి పద్మశ్రీ ఇల్లు. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3702/2019, తేది:10-04-2019, ఎస్ఆర్ఒ మిర్యాలగూడ.
సైట్ విస్తీర్ణం: 111 చ.గజాలు రోడ్ వెడల్పు ఏరియా: 8.30 చ.గజాలు. నికర ప్లాట్ విస్తీర్ణం: 102.70 చ.గజాలు
గూగుల్ కో-ఆర్డినేట్స్ : 16.883678, 79.568184
రిజర్వు ధర: రూ. 28,29,000/- బయానా: రూ.2,82,900/- బిడ్ పెంపుదల: రూ. 28,290/-

ఇ-వేలం తేది మరియు సమయం: 26-06-2025న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య
(10 నిమిషాల అవధిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్: https://baanknet.com

బయానా దాఖలు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం ముగింపులోగా బయానాను డిపాజిట్ చేయవలెను మరియు అస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను. ఏదేని సాంకేతిక సమస్యలను నివారించుటకు ముందుగానే అస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను.

మొబైల్ నం. మరియు చెల్లుబాటగు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.comలో రిజిస్టర్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడింగ్ రూల్స్ కొరకు https://baanknet.com యొక్క హోం పేజ్‌లో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించండి: 8291220220 ఇ-మెయిల్ ID support.baanknet@psballiance.com. ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్లను దాఖలు చేసే ముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు టెండరుదారు వెబ్‌సైట్ https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in ను చూడవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆసక్తిగల బిడ్డరు సంప్రదించగలరు: అధీకృత అధికారి, 249/3RT, 1వ అంతస్తు మెయిన్ రోడ్డు ఎస్ఆర్ నగర్, హైదరాబాద్ - 500038, తెలంగాణ. మొబైల్ నం. 9987321173, 8919686432.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 23-05-2025
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
అస్సెట్ రికవరీ శాఖ.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

అర్జంటుగా కావలెను
Part time/full time jobs PMCCS SVE ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. అర్హత:Inter/Degree, Cont:9010925134, 8688689268.
NLG_329463

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,